# రైసిన డైలాగ్ యొక్క రెండవ ఎడిషన్, న్యూ ఢిల్లీ (జనవరి 17-19, 2017)

జనవరి 14, 2017

మార్చ్ 2016 లో విజయవంతంగా ముగిసిన రైసిన డైలాగ్ తరువాత, రైసిన డైలాగ్ యొక్క రెండవ ఎడిషన్ ను విదేశీ వ్యహారాల మంత్రాలయం ఆబ్సర్వర్ రిసర్చ్ ఫౌండేషన్ వారి భాగస్వామ్యము లో 17-19 జనవరి 2017 లలో న్యూ ఢిల్లీలో నిర్వహించనుంది. ఈ డైలాగ్ యొక్క వేదిక న్యూ ఢిల్లీ చాణక్యపూరి లోని తాజ్ ప్యాలెస్.

ఈ సంవత్సరం డైలాగ్ యొక్క శీర్షిక "కొత్త సాధారణం : బహుధ్రువాలతో బహుపాక్షికత్వం". ఈ డైలాగ్ భారత్ యొక్క ప్రధానమైన వార్షిక భౌగోళిక-రాజనైతిక సమావేశము మరియు అతి తక్కువ సమయములో అంతర్జాతీయ కాలెండర్ లో అందరూ ఎదురు చూసే గ్లోబల్ సమావేశంగా ఎదిగింది.

ఈ డైలాగ్ లో భారత విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి, శ్రీ MJ అక్బర్, నేపాల్ విదేశాంగ మంత్రి, శ్రీ ప్రకాష్ శరణ్ మహత్, అఫ్ఘానిస్తాన్ మాజీ అధ్యక్షుడు, Mr. హమీద్ కర్జయి, ఆస్ట్రేలియా మాజీ ప్రధాన మంత్రి, Mr. కెవిన్ రుడ్డ్ మరియు బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి గారి అంతర్జాతీయ వ్యవహారాల సలహాదారు, Mr. గౌహర్ రిజ్వీ తో కూడిన ప్రారంభ పానెల్ వుంటుంది.

ప్రారంభ పానెల్ ముందు ఐక్య రాజ్య సమితి సెక్రెటరీ జనరల్ Mr. ఆంటోనియో గుతెర్రెస్ గారి ఇచ్చిన వీడియో సందేశం ప్రసారం చేయబడుతుంది.

18-19 జనవరి 2017 లలో అనేక మంత్రి స్థాయి మరియు కీ నోట్ ప్రసంగాలు డైలాగ్ లో చోటుచేసుకోనున్నాయి.
శీర్షిక పై ఉపన్యాసం విదేశాంగ కార్యదర్శి డా. ఎస్. జయశంకర్ చేస్తారు. డైలాగ్ లో ఉపన్యాసాలు చేసే ముఖ్య విదేశీ వ్యక్తులలో UK సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఫారిన్ అండ్ కామన్ వెల్త్ అఫైర్స్ Mr బోరిస్ జాన్సన్, శ్రీ లంక ప్రాంతీయ అభివృద్ధి మంత్రి, ఫీల్డ్ మార్షల్ శరత్ ఫోన్సెకా, కెనడా మాజీ ప్రధాన

మంత్రి, Mr. స్టీఫన్ హార్పర్, ఫ్రాన్స్ అధ్యక్షునికి దౌత్య సలహాదారు, Mr. జ్యాక్విస్ ఔడిబెర్త్, జపాన్ విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ ఉప మంత్రి, Mr. శున్సుకే తాకే, పసిఫిక్ కమాండ్ కమాండర్, అడ్మిరల్ హ్యారి B. హ్యారిస్ Jr., మరియు US నావల్ ఫోర్సెస్ యూరోప్ మరియు ఆఫ్రికా కమాండర్ అడ్మిరల్ మిచీల్ హోవార్డ్ వున్నారు.

భారత కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ లో సీనియర్ మంత్రులు కూడా ఈ సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు మరియు డైలాగ్ లో పాల్గొంటున్న సభ్యులతో ముఖాముఖీ జరుపుతారు.

ఈ కార్యక్రమములో ఒక ముఖ్యమైన అంశము చివరి రోజున విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి, శ్రీ MJ అక్బర్ మరియు అఫ్ఘానిస్తాన్ మాజీ అధ్యక్షుడు, Mr. హమీద్ కర్జయి ల మధ్య జరగనున్న ఒన్-టు-ఒన్ సంభాషణ.

డైలాగ్ యొక్క రెండవ ఎడిషన్ పై ప్రపంచం నలుమూలల నుండి అత్యుత్సాహం కనబడింది. మొదటి ఎడిషన్ లో 40 దేశాలు మరియు 120 మందీ విదేశీ ప్రతినిధులు పాల్గొనగా, రెండవ ఎడిషన్ లో 65 దేశాలు మరియు 250 కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని ఊహిస్తున్నారు. ఇందులో చాలా మందీ అనేక ఉప శీర్షికలతో నిర్వహించబడి, అనేక మందీ రాజనైతిక నేతలు, దౌత్యవేత్తలు, సీనియర్ జనరల్స్ మరియు అడ్మిరల్స్, వ్యూహాత్మక నిపుణులు మరియు మేధావులు పాల్గొనే చాలా పానెల్స్ లో, కొన్నిసమకాలీన పానెల్స్ తో సహా, పాల్గొంటారు.

న్యూ ఢిల్లీ
జనవరి 14, 2017